

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి నల్గొండ జిల్లా

యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, | సోమవారం నవంబర్ 23,2026

అర్హత ఉన్న కుటుంబాలు పేరు నమోదు చేసుకోవాలి

రఘునాథపల్లి: అర్హులైన ప్రతీ కుటుంబం ఇందిర మ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా సూచించారు. శనివారం నిడిగొండ జీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పథకం నమోదు ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, డేటా ఎంట్రీ విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ ఆధారంగానే వివరాలను నమోదు చేయాలని, నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరబాట్లు జరగకుండా ఫోన్, ఆధార్ నంబర్లను ఖచ్చితంగా సరి చూడాలన్నారు. ఎంపీడీఓ శ్రీనివాసన్‌కావ్య, మారుజోడు రాంబాబు, సర్పంచ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం!

-నూతన ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ బి.ఎం. సందీప్‌తో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య భేటీ

యాదగిరిగుట్ట,నవంబర్22(విజన్‌ఆంధ్ర)



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. నూతనంగా నియమితులైన ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ బి.ఎం. సందీప్‌ను ఆదివారం గాంధీభవన్‌లో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సందీప్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరవేయడం తదితర అంశాలపై చర్చించారు. పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతామని బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం..

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి..

నూతనకల్, నవంబర్ 22(విజన్ ఆంధ్ర)



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన బొల్క సౌనమ్మ ,లింగంపల్లి గ్రామానికి చెందిన కురేషం శేషు లు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో హాస్పటల్ లో చికిత్స చేయించుకోగా వారికి ముఖ్యమంత్రి సహయ నిధి నుండి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సహకారంతో బొల్క సౌనమ్మ కి 37 వేల రుపాయల చెక్కును, కురేషం శేషు కు 20 వేల రూపాయల చెక్కును అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

మహిళా హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు చేయాలి

భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ

నాంపల్లి,నవంబర్, 22(విజన్ ఆంధ్ర):



మహిళల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య నల్లగొండ జిల్లా కన్వీనర్ గిరి రమ పిలుపునిచ్చారు. ఆదివారం నాంపల్లి సీపీఐ కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య మూడవ మండల మహాసభను మండల మహిళా సమాఖ్య కన్వీనర్ మెగావత్ వల్లి నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గిరి రమ మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కన్వీనర్ గిరి రమ, మహిళా సమాఖ్య మునుగోడు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మాధగోని విజయలక్ష్మి, మాధగోని సత్తమ్మ, సీపీఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ మాట్లాడుతూ.. డిసెంబర్ 13న నల్లగొండ జిల్లాలో నిర్వహించనున్న భారత జాతీయ మహిళా సమాఖ్య మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.నేటి సమాజంలో మహిళలు అనేక ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. మహిళలకు భద్రత, సమాన పనికి సమాన వేతనం, రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహాసభలో భారత జాతీయ మహిళా సమాఖ్య నాంపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షురాలిగా మెగావత్ వల్లి, ప్రధాన కార్యదర్శిగా పల్లెటి శోభారాణి, సహాయ కార్యదర్శిగా మోగుదాల సైదమ్మ, ఉపాధ్యక్షురాలిగా శెట్టిపల్లి ఈశ్వరమ్మ, కోశాధికారిగా ఊరిపక్క బాయమ్మ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నారపాక రాధ,కానుగుల మంజుల, చిన్నోజు ఆదిలక్ష్మి, గొడ్డేటి ముత్యాలి, బుషిపాక అరుణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బుషిపాక సైదమ్మ, బుషిపాక పద్మ, సుదనబోయిన ఎల్లమ్మ, గిరి పద్మతో పాటు మహిళా సమాఖ్య సభ్యులు, సీపీఐ నాయకులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

31వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

-ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

-కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్

భువనగిరి నవంబర్ 22(విజన్ ఆంధ్ర):



భువనగిరి పట్టణంలోని 31వ వార్డు బంజారాహిల్స్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ మాట్లాడుతూ, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు.

ఈ పథకం ద్వారా కుటుంబంలో సంపాదించే వ్యక్తి దురదృష్టవశాత్తూ మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా పరిహారం అందుతుందని వివరించారు. పేజి 2లో

పొలాల్లో గడ్డి తగలబెడుతున్న రైతులు.. పర్యావరణానికి పెను ముప్పు

పంట అవశేషాల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించని అధికారులు

తుంగతుర్తి, నవంబర్ 22:(విజన్ ఆంధ్ర)



పంట కోతలు పూర్తయిన తర్వాత పొలాల్లో మిగిలిపోయిన గడ్డిని రైతులు తగలబెడుతుండటంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోంది. వ్యవసాయ పొలాల్లో ఎక్కడ చూసినా గడ్డి కాల్చుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. పంట అవశేషాలను తొలగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ, వాటిపై సరైన అవగాహన లేకపోవడంతో రైతులు గడ్డికి నిప్పు పెడుతున్నట్లు తెలుస్తోంది.గడ్డిని కాల్చడం వల్ల వెలువడే పొగతో గాలి కాలుష్యం పెరగడమే కాకుండా, నేలలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు దెబ్బతినే ప్రమాదం ఉంది. భూమి సారవంతం తగ్గడంతో పాటు పంటల దిగుబడిపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.అంతేకాకుండా పొలాల పక్కన ఉన్న చెట్లు, పచ్చిక బయళ్లు, ఇతర పంటలకు మంటలు వ్యాపించే ప్రమాదం కూడా లేకపోలేదు.అయితే ఇంత జరుగుతున్నా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తగిన స్థాయిలో అవగాహన కల్పించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పంట కోతల సమయంలోనే గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి గడ్డిని కాల్చడం వల్ల కలిగే నష్టాలను వివరించాల్సిన అధికారులు ఆ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం లేదని రైతులు, ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గడ్డిని కాల్చకుండా పొలంలోనే కలియదున్నడం, పశువుల మేతగా వినియోగించడం, కంపోస్టు ఎరువుగా తయారు చేసుకోవడం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా పర్యటించి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కల్పించడంతో పాటు, గడ్డి కాల్చకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

31వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

పథకం ముఖ్య ఉద్దేశాలు: ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించడం.కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆర్థిక భరోసా అందించడం.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడం.అర్హులైన కుటుంబాలకు బీమా సదుపాయం అందించడం.బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించడం.
పథకానికి అర్హతలు: రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒకరికి మాత్రమే బీమా సదుపాయం.బీమా పొందే వ్యక్తి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలి. ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర వివరాలు సమర్పించాలి. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల పరిహారం అందుతుంది.
ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, 31వ వార్డులోని అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అధికారి పొట్ట శ్రీనివాస్, ఆపరేటర్ మహేశ్వరి, ఏరియా సూపర్వైజర్ ప్రశాంతి, చిత్రమ్ నరేష్, బానోతు సంతోష్ నాయక్, బానోత్ జ్యోతి, భార్గవ్, అనూష మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పేదల మొహంలో చిరునవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం..

ఎమ్మెల్యే సామెల్

తిరుమలగిరి నవంబర్ 22 (విజన్ ఆంధ్ర)

పేదల మొహంలో చిరునవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
ఇండ్లు లేని ప్రతి నిరుపేదలకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని కోకియ తండా గ్రామపంచాయతీలో గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం లో పాల్గొని మాట్లాడారు. అనంతరం గృహప్రవేశ దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గత ఎమ్మెల్యే ఎన్నడు కూడా గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి పట్టించుకోలేదని, ఇళ్లను నిర్మిస్తామని చెప్పి ప్రజలనుమోసం చేశారని ఆరోపించారు, ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం గ్రామశీల్లో అర్హులైన నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లలను నిర్మిస్తామని చెప్పి, మాట ప్రకారమే ఇల్లు నిర్మించామ ని అన్నారు. రెండవ దశలో ఇందిరమ్మ ఇండ్లను



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్లు ఊరించిన గత ప్రభుత్వం ఒక్కరికైనా పక్కా ఇల్లు ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కిదక్కిందని అన్నారు. ప్రతీ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరు చేసి ప్రతి పేదోడికి పక్కా ఇల్లు నిర్మించమని అన్నారు.
ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం మనీ అన్నారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు.
గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి జనార్ధన్, గ్రామ సర్పంచ్ ప్రేమ్ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసింహపురంలో హోరాహోరీగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

మునగాల, నవంబర్ 22:



మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. శ్రీ కోదండరామస్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.గ్రామానికి చెందిన న్యూ జనరేషన్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నీలో నేడు రెండో రోజు ఆటలు హోరాహోరీగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 10 జట్లు పేర్లు నమోదు చేసుకుని పోటీల్లో తలపడ్డాయి.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న ఈ కబడ్డీ మ్యాచ్‌లను తిలకించేందుకు గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆటగాళ్ల పట్టుదల, రైడ్‌లతో మైదానంలో ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది.

పేరబోయినగూడెం, తుంగగూడెం గ్రామాల్లో ఆధ్యాత్మిక అవగాహన కార్యక్రమం

నాగారం, నవంబర్ 22(విజన్ ఆంధ్ర):

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక చింతన, భగవద్గీత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక తొర్రూరు కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని పేరబోయినగూడెం, తుంగగూడెం గ్రామాల్లో భగవద్గీతతో పాటు అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచారం చేపట్టారు.
ఈ సందర్భంగా కార్తీక పౌర్ణమి రోజున దేవాలయాల్లో ధ్వజస్తంభంపై దీపం

కార్తీక పౌర్ణమి ఆధ్యాత్మిక విశిష్టతపై త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



వెలిగించడం వెనుక ఉన్న విశిష్టత, అంతరార్థాన్ని కమిటీ సభ్యులు వివరించారు. ధ్వజస్తంభంపై వెలిగించే దీపం దేవాలయంలోకి ప్రవేశించే భక్తులకు ప్రాపంచిక విషయాలపై ఉన్న ధ్యాసను విడిచిపెట్టి దైవచింతనతో గర్భగుడి వరకు చేరుకోవాలనే సందేశాన్ని అందిస్తుందని తెలిపారు.
అదేవిధంగా మానవ శరీరాన్ని దేవాలయంగా భావించి, బాహ్య ప్రపంచంలోని విషయాలను విడిచిపెట్టి అంతర్ముఖులై ఆత్మదర్శనం పొందే ఆధ్యాత్మిక మార్గాన్ని గురువుగారు రచించిన 'దేవాలయ రహస్యములు' గ్రంథంలో వివరించారని పేర్కొన్నారు.
కార్తీక మాసం డిసెంబర్ 8వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దీపారాధన చేయడంతో పాటు యోగ సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని, దీపం వెలిగించడం ద్వారా ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక తొర్రూరు కమిటీ అధ్యక్షుడు బి. సుధాకర్, సభ్యులు గణేష్ శర్మ, అశోక్ శ్రేష్టి, దారం మధు, మణి, రిషి దశరథ, సమత, కావ్య, స్రవంతి, నాగమణి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

వలిగొండ నవంబర్ 22 (విజన్ ఆంధ్ర)

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవం అర్చకులు, వేదపండితులచే అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి,చైర్మన్ దంపతులు శ్రీస్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. కళ్యాణానికి విచ్చేసిన భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పట్టు వస్త్రాలు అందజేసి



ఆశీర్వచనం నిర్వహించారు. తదుపరి అన్నదాన సత్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పిసాటి శ్రీనివాస్ రెడ్డి– రేణుకల కుమారులు పిసాటి జితేందర్ రెడ్డి మౌనిక, పిసాటి ఉపేందర్ రెడ్డి --శిల్ప, పిసాటి రవీందర్ రెడ్డి -- త్రిజిత, నీలాద్రి & ఆరుద్ర హాస్పిటల్స్ హయత్ నగర్ వారు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ మహోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య, చైర్మన్ తుమ్మల శ్రీనివాస్– లక్ష్మీ దంపతులు, వెంకటాపురం గ్రామ సర్పంచి కర్నేకంటి కళమ్మ యాదయ్య, ధర్మకర్తలు తుమ్మల కరుణాకర్ రెడ్డి,దామెర అనంతాచారి, కంబాలపల్లి అండాలు,కొత్త జంగయ్య,ఆవుల చంద్రకళ, రాధారపు రమేష్,భట్టు నర్సింహ్మ,మీసాల ముత్యాలు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి,కూర వెంకటేశం,ఎస్.నర్సింహ్మ, బుర్ర్ల కుమార్ గౌడ్,బోడిగే వెంకటేశం ఎక్స్ అఫిషియో మెంబర్ ప్రతాపురం శ్రీనివాసాచార్యులు,మండల నాయకులు, గ్రామపెద్దలు, దేవస్థానం అర్చకులు,సిబ్బంది , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం..

నూతనకల్, నవంబర్ 22 (విజన్ ఆంధ్ర)



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి మాదిరెడ్డి టెండూల్కర్ రెడ్డి, మానస రెడ్డి ల వివాహ వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగాయి.ఈ వివాహ వేడుకలకు కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్,పూర్వ విద్యార్థులు హాజరై వధూవరులను ఆశీర్వదించి జ్ఞాపికను వధూవరులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారుల సంఘాలకు ఎన్నికలేవీ?

ఆరేళ్లుగా ముగిసిన పాలకవర్గాల పదవీకాలం..

-రాష్ట్రంలో కొత్తగా యూనియన్లు ఏర్పాటు చేయాలి

గొర్రెల పెంపకందారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ

బీబీనగర్:22/నవంబర్ (విజన్ ఆంధ్ర)

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని గొర్రెల పెంపకందారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ ఆవేదన వ్యక్తం



చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 8,369 గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు ఉండగా, వాటి పాలకవర్గాల పదవీకాలం ముగిసి ఆరేళ్లు గడుస్తున్నా నేటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం విచారకరమన్నారు.

రాష్ట్రంలోని అన్ని సంఘాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో గతంలో పశుసంవర్ధక శాఖ జీవో నంబర్ 6 జారీ చేసి చర్యలు చేపట్టినప్పటికీ, ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగడం లేదని విమర్శించారు. ఎన్నికలు లేకపోవడంతో సంఘాల కార్యకలాపాలు, గొర్రెల పెంపకందారుల సమస్యల పరిష్కారంపై ప్రభావం పడుతోందన్నారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్లను ఏర్పాటు చేయాలని, గ్రామస్థాయి సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిపి సంఘాలను బలోపేతం చేయడంతోపాటు గొర్రెల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని సోము రమేష్ కురుమ విజ్ఞప్తి చేశారు.

మెడికల్ స్టోర్ ను ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తి

భువనగిరి నవంబర్ 22(విజన్ ఆంధ్ర):

భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తా దగ్గర ఇండైజెన్ జనరిక్స్ మెడికల్ స్టోర్స్ ని ప్రారంభించిన యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి , పల్స్ హాస్పిటల్ యజమాని డాక్టర్ ఒవైస్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ధరలు ఉంటాయని, ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అత్తహర్ ,తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి నవంబర్ 22(విజన్ ఆంధ్ర):

భువనగిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి 90వ



జన్మదినాన్ని పురస్కరించుకుని, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి, స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ ఎలిమినేటి కృష్ణారెడ్డి కి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మదారం రాము కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,దండబోయిన బాలరాజు యాదవ్,కట్కూరి నరేష్, మోతె మనోహర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఉన్నత విద్యతోనే సమాజ మార్పు సాధ్యం -- ఎంఎస్ఎఫ్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పొట్ట వెంకటేశ్వర్లు మాదిగ

బీబీనగర్, నవంబర్ 22 (విజన్ ఆంధ్ర):

మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పొట్ట వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన ఎం ఎస్ ఎఫ్ మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎం ఎస్ ఎఫ్ బీబీనగర్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 32 ఏళ్లకు పైగా చేసిన పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని, విద్యార్థులు వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 23న భువనగిరిలోని ఏఆర్ గార్డెన్స్‌లో జరిగే ఎమ్మెస్ ఎఫ్ జిల్లా సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

నూతన మండల కమిటీ:

- అధ్యక్షుడు: పొట్ట భాను ప్రకాష్ మాదిగ



- అధికార ప్రతినిధి: సల్ల దిలీప్ మాదిగ
- ఉపాధ్యక్షుడు: ఊట్ల లోకేష్ మాదిగ
- ప్రధాన కార్యదర్శి: పెరుమాండ్ల హర్షవర్ధన్ మాదిగ
- సహాయ కార్యదర్శి: గోల్కొండ హరిబాబు మాదిగ
- ప్రచార, సోషల్ మీడియా కన్వీనర్: వంగూరి రఘురాం మాదిగ
- సంయుక్త కార్యదర్శి: గుండె వంశీ మాదిగ

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బుల్లెట్ ట్రైన్ సాధనకు ప్రజల స్పందన గణనీయం.

సూర్యాపేట నవంబర్ 22:(విజన్ ఆంధ్ర)

వంట వార్పు సక్సెస్ పై కృతజ్ఞతాభినందన సమావేశంలో ఉద్యమ నేతలు సూర్యాపేటఉద్యమాలకు పురిటిగడ్డ సూర్యాపేట అన్న నినాదాన్ని బుల్లెట్ ట్రైన్ సాధన వంటవార్పు ద్వారా మరోసారి రుజువైందని బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ వెల్లడించారు. ఆదివారం పద్మశాలి భవన్ లో జరిగిన వంటావార్పు సక్సెస్ కృతజ్ఞతాభినందన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమం కానుండి తెలంగాణ సాయుధ పోరాటం తొలి విడత బలి విడత తెలంగాణ ఉద్యమానికి పోరాట చరిత్ర కలిగిన సూర్యాపేట ప్రజలు ఇంటి ముందుకు వచ్చిన బుల్లెట్ ట్రైన్ ప్రక్కదవ పట్టించే వారి భరతం పట్టేందుకు రోడ్లపైనే వంటలు చేసుకొని భారీగా నిరసన తెలిపిన ఘనత తక్కిందన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన కమిటీ ఇచ్చిన వంటావార్పు కార్యక్రమంలో 100 సెంటర్లకు పైగా రోడ్లపై భోజనాలు ఉండి ముకుమ్మడిగా భోజనాలు చేసిన అందరికీ ఉద్యమ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత నాలుగు నెలలుగా కొనసాగిన



ఉద్యమంలో బుల్లెట్ ట్రైన్ ని పక్కదోవ పట్టకుండా రెండు ప్రభుత్వాలను దిబ్బంధం చేసి ఆపగలిగాము. మొదటగా ప్రకటించిన ప్రకారం శంషాబాద్ నుండి వయా జాతీయ రహదారి 65 సూర్యాపేట మీదుగా బుల్లి ట్రైన్ కొనసాగేలా తీవ్రస్థాయిలో మిరిటెంటు ఉద్యమాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పట్టణ ప్రజలతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ఉద్యమంలో భాగస్వాములై ఉద్యమ కమిటీ ఇచ్చిన పిలుపుకు ముందుకు వచ్చి మనకు వచ్చిన బుల్లెట్ ట్రైన్ మనమే దక్కించుకోవాలని ఇది సూర్యాపేట ప్రజల మనోభావాలకు చెందిన ఆకాంక్ష అని వారన్నారు. వంట వార్పు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన పట్టణ వర్తక,వానిజ్య ,వ్యాపార, వృత్తి, కుల, రాజకీయ, విద్యార్థి, యువజన ,ఉద్యోగ ,విద్య ,కార్మిక,మహిళ , సంఘాలు మరియు మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఈనెల 24న కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని 200 మంది మహిళలతో మినీ ట్యాంక్ బండ్ వద్ద బుల్లెట్ ట్రైన్ కార్తీక మహా దీపం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలో ఉన్న మహిళలు విద్యార్థులు కార్తీక పౌర్ణమి రోజు సద్దలచెరువు ట్యాంకుబండ్ పై సాయంత్రం 6 గంటలకు బుల్లెట్ ట్రైన్ ఆకృతిలో 200 మంది దీపాలు వెలిగించి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు పెద్దిరెడ్డి రాజా, నిమ్మల శ్రీనివాస్ గౌడ్,ధర్మార్జున్, రమణాచారి, చలమల్ల నరసింహ, డేవిడ్ కుమార్, భూపతి రాములు, అనంతుల మధు, వెలుగు వనిత, సకినాల కృష్ణ, నేరెళ్ల మధు, బొమ్మగాని శ్రీనివాస్, సింహాద్రి సట్టు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత జ్ఞాపకాలు నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు..



సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ ఆసుపత్రి సమీపంలోని ప్రగతి విద్యానిలయం లో 2002--2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి స్నేహాలు, ఉపాధ్యాయుల బోధనలు, సరదా సంఘటనలను గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు అరుణజ్యోతి, నయీముద్దీన్, నాగయ్య, అపర్ణ, అస్లం, జావిద్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, ఉప్పలయ్యలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, ప్రవీణ్, శ్రీకాంత్, రవిప్రకాష్, నాగేంద్రబాబు, సందీప్, షీలా, శంకర్, బి.శ్రీకాంత్, శంకర్ గౌడ్, మహేష్, ఉషారాణి, దివ్య, స్వప్న, సంధ్యారాణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ గిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం.

భువనగిరి నవంబర్ 22(విజన్ ఆంధ్ర):

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం ఆలయంలోని అష్టలక్ష్మి మంటపంలో కార్తీక దామోదర హవనము నిర్వహించారు.అనంతరం వైభవ మంటపంలో సత్య నారాయణ వ్రతం నిర్వహించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశు లైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం సంధ్య వేళ ఆలయ ధ్వజస్తంభమునకు మోక్ష నారాయణ దీపాన్ని వెలిగిస్తారు. ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో



శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

ఖాకీ వెనుక మానవత్వం.. ఆపదలో ఆపద్బాంధవుడు ఎస్ఐ సంజీవరెడ్డి!

ఆకుపాముల ప్రమాదంలో దంపతులను పోలీస్ వాహనంలో ఆస్పత్రికి తరలింపు

గతంలోనూ ముకుందాపురం వద్ద బస్సు డ్రైవర్ ప్రాణాలు కాపాడిన వైనం

మునగాల నవంబర్22 (విజన్ ఆంధ్ర)

రోడ్డు ప్రమాదం జరిగితే ‘గోల్డెన్ అవర్’ (తొలి గంట) ఎంతో కీలకం. ఆ సమయంలో అంబులెన్స్ కోసం వేచి చూడకుండా, తానే స్వయంగా రంగంలోకి దిగి క్షతగాత్రుల ప్రాణాలు నిలబెడుతున్నారు మునగాల ఎస్ఐ సంజీవరెడ్డి. కేవలం శాంతిభద్రతల పరిరక్షణ, కేసుల



నమోదుకే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న వారికి ‘ఆపద్బాంధవుడిలా’ అండగా నిలుస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్నారు.

ఆదివారం ఆకుపాముల వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో సూర్యాపేటకు చెందిన షేక్ ఖాన్, ఆయన భార్య బీబీ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే మెరుపు వేగంతో స్పందించిన ఎస్ఐ సంజీవరెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుల పరిస్థితిని గమనించి, అంబులెన్స్ వచ్చే వరకు ఆలస్యం చేయకుండా స్థానికుల సాయంతో తన పోలీసు వాహనంలోనే వారిని ఆస్పత్రికి తరలించి సకాలంలో వైద్యం అందేలా చేశారు.

గతంలోనూ రెండు గంటల పాటు శ్రమించి..

ఎస్ఐ సంజీవరెడ్డి ఇలా సాహసోపేతంగా ప్రాణాలు కాపాడటం ఇదే మొదటిసారి కాదు. రెండు నెలల క్రితం ముకుందాపురం వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో క్యాబిన్‌లో ఇరుక్కుపోయి మృత్యువుతో పోరాడుతున్న డ్రైవర్‌ను దాదాపు రెండు గంటల పాటు శ్రమించి సురక్షితంగా బయటకు తీశారు.

జాతీయ రహదారిపై ఎక్కడ ప్రమాదం జరిగినా అంబులెన్స్ కంటే ముందే అక్కడ వాలిపోతూ బాధితులకు భరోసా ఇస్తున్న ఎస్ఐ సంజీవరెడ్డి సేవలను స్థానిక ప్రజలు, వాహనదారులు కొనియాడుతున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన డా. కొప్పుల సైదిరెడ్డి

హుజూర్ నగర్, నవంబర్ 22(విజన్ ఆంధ్ర):

హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన అమరారపు సైదులు – భూమిక దంపతుల బావమరిది, చెల్లెలు నాగయ్య – భవానిల వివాహ మహోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ డా. కొప్పుల సైదిరెడ్డి



ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

నూతన వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఆయన, వారి వైవాహిక జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, స్థానిక నాయకులు అమరారపు త్రివేణి సైదులు, మాజీ వార్డు సభ్యులు కడియాల రమేష్, తుమ్మకొమ్మ సుందర్, నూకపంగు లక్ష్మయ్య, కొరివి రాము తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి అమానుషం

నాంపల్లి,నవంబర్,22(విజన్ ఆంధ్ర):
నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 45వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న దళిత మహిళ చందుపట్ల రమణమ్మ (45)పై జరిగిన దాడిని నిరసిస్తూ ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ మండల కన్వీనర్ ఏదుళ్ల సునీత మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి చేయడం అత్యంత అమానుషమని, ఇటువంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రమణమ్మ విధుల్లో భాగంగా చెత్త సేకరిస్తున్న సమయంలో ట్రాక్టర్‌పై నిలబడి చెత్తను



అందుకునే క్రమంలో ఇనుకతో నిండిన బస్తాను పైకి ఎత్తలేకపోయిందని, దీంతో ఆగ్రహానికి గురైన బాలకృష్ణ అనే వ్యక్తి ఆమెను కులం పేరుతో అసభ్య పదజాలంతో దూషిస్తూ సెంట్రింగ్ కర్రతో కాళ్లపై విచక్షణారహితంగా దాడి చేయడం దారుణమని పేర్కొన్నారు. సమాజానికి సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల ఇలాంటి దాడులకు పాల్పడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఈ ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన ప్రధాన నిందితుడితో పాటు కులం పేరుతో దూషించిన వారిపై కూడా చట్టప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలు రమణమ్మకు తగిన న్యాయం చేయడంతో పాటు మెరుగైన వైద్యం, పూర్తి భద్రత కల్పించాలని కోరారు. భవిష్యత్తులో పారిశుద్ధ్య కార్మికులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కో-కన్వీనర్ రేవెల్లి యాదయ్య, తెలంగాణ జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్యతో పాటు జీపీ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ పున:ప్రతిష్ట మహోత్సవం

-- విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ నిర్మాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

వలిగొండ నవంబర్ 22 (విజన్ ఆంధ్ర)
వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పురం (మదిరే)పల్లె వంపు గూడెంలో శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ నిర్మాణ మహోత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ బొక్క పద్మారెడ్డి, వైస్ చైర్మన్ గూడూరు నర్సిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పాల్గొని ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు దేవాలయ పున:ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం భక్తులకు బొక్క ఝాన్సీ,చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు, అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను గ్రామ పెద్దలను ఆలయ కమిటీ సభ్యులు మెమెంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి, ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గరిసే రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నారాయణగూడెంలో గడ్డి వాములకు నిప్పు

-- 150 మోపులు దగ్ధం

మునగాల నవంబర్22 (విజన్ ఆంధ్ర)
మునగాల మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీ హైస్కూల్ పక్కన ఉన్న గడ్డి వాములకు ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన మిట్టగనుపుల రోషయ్య, తాళ్లపాక శివలకు చెందిన సుమారు 150 గడ్డి మోపులు కాలిపోయాయి.
సమాచారం అందుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకట్ ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బంది దారా రవి ద్వారా గ్రామంలోని ట్యాంకర్‌ను నీటితో నింపించి మంటలను అదుపులోకి తెచ్చే చర్యలు చేపట్టారు. వార్డు సభ్యులు కొమ్ము మధు, మాజీ ఎంపీటీసీ గురోజా రోషయ్య, మాజీ వార్డు సభ్యుడు తాళ్లపాక సురేష్, గ్రామ యువకులు రాజు, కరుణాకర్, గోపి, రాజేష్, నరేందర్ తదితరులు అక్కడికి చేరుకుని మంటలు



మరింత వ్యాపించకుండా అర్పడంలో సహకరించారు. ఫైర్ ఇంజన్ సిబ్బందితో కలిసి మంటలను ఆర్పడంలో తోడ్పడిన సిబ్బంది, ప్రజాప్రతినిధులు, యువకులకు సర్పంచ్ కాంపాటి వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు. నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

డిటిఎఫ్ మండల ఎన్నిక..

నూతనకల్, నవంబర్ 22 (విజన్ ఆంధ్ర)



డిటిఎఫ్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన దామల్ల వెంకన్న, షేక్ సైదులు లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా బి.మంగు,కే.సిరిచందన, కార్యదర్శులుగా పి నరసింహ చారి,ఎం సైదులు,వి.జయమ్మ, జిల్లా కౌన్సిలర్లుగా బయ్య దేవేందర్,ఇరుగు యాదగిరి, ఎం ఉమారాణి,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా జె.అబ్రహం, సభ్యులుగా వై.చంద్రశేఖర్ రెడ్డి, వి.సైదులు లు ఎన్నికైనట్లు వారు తెలిపారు.ఎన్నికల అధికారిగా పాల్వాయి భిక్షం, పరిశీలకులుగా ఎం నాగన్న లు వ్యవహరించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి..

సూర్యాపేట నవంబర్ 22:(విజన్ ఆంధ్ర)
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని మాజీ



మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రజ హాస్పిటల్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 1971లో డాక్టర్ ఏపీ విఠల్ పేరుతో విఠల్ హాస్పిటల్‌ను ప్రారంభించి ఎంతోమందికి వైద్య సేవలు అందించారని గుర్తుచేశారు. అదే వైద్య సేవల వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆధునిక వైద్య సదుపాయాలతో సుప్రజ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి, హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఏ. రామయ్య, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

రహీంఖాన్ గూడ శివారులో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

బీబీనగర్, నవంబర్ 22 (విజన్ ఆంధ్ర):

మండల కేంద్రంలోని రహీంఖాన్ గూడ గ్రామ శివారులోని నీరు నిల్వ ఉన్న వ్యవసాయ పొలంలో ఓ వ్యక్తి మృతదేహం లభించడం కలకలం రేపింది. మృతుడిని కర్ణాటక రాష్ట్రం కలబురిగి జిల్లా చిత్తాపూర్ సబ్ డివిజన్ పరిధిలోని ఇవాని గ్రామానికి చెందిన విజయ్ (లోకేష్ కుమారుడు)గా పోలీసులు గుర్తించారు.

పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 19న కలబురిగి జిల్లా నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చినట్లు రైల్వే టికెట్ ఆధారంగా తెలుస్తోంది. సంఘటనా స్థలంలో లభించిన ఆధార్ కార్డు, ఇతర వ్యక్తిగత పత్రాల ద్వారా మృతుడి వివరాలను గుర్తించారు.

ప్రాథమిక పరిశీలనలో వ్యక్తి తనకు తానుగా నిప్పంటించుకున్నట్లు అనుమానాలు



వ్యక్తమవుతున్నాయి. అనంతరం సమీపంలోని నీరు నిల్వ ఉన్న వ్యవసాయ పొలంలో పడిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. అయితే మృతికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.



సంఘటనా స్థలాన్ని బీబీనగర్ ఎస్‌హెచ్‌ఓ సూర్య నాయక్ పరిశీలించారు. ఫిర్యాదు స్వీకరించి చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి, పూర్తి విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.

ప్రతి కుటుంబ సభ్యులు జీవిత బీమాకు దరఖాస్తు చేసుకోవాలి. ఎంపీడీవో ఉమాదేవి.

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్21(విజన్ ఆంధ్ర);



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి ప్రతి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని బట్టుగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తికి జీవిత బీమా పథకం వర్తిస్తుందని మిగతా కుటుంబ సభ్యులందరికీ నామినీ గా చేసుకునే అవకాశం కల్పించబడిందని దీనికై 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు.అనుకోని పరిస్థితులలో కుటుంబ పెద్దను కోల్పోయినట్లయితే ప్రభుత్వం తరఫున ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఉపకరిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య,ఉపసర్పంచ్,గ్రామపంచాయతీ కార్యదర్శి సాధిక్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,డాటా ఎంట్రీ ఆపరేటర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జీనియస్ పాఠశాలలో విద్యార్థులచే రైతు మార్కెట్

భువనగిరి నవంబర్ 22(విజన్ ఆంధ్ర):

స్థానిక జీనియస్ పాఠశాలలో శనివారం ప్రీ ప్రైమరీ విద్యార్థులచే రైతు మార్కెట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల కూరగాయలు ఆకుకూరలు షాపులు ఏర్పాటు చేసి అమ్మకాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వి సుచరిత ఏర్పాటు చేసిన వాటిని సందర్శించి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు రైతులు పండించిన



కూరగాయలు రైతు బజార్లో వ్యాపారులకు ఎలా అమ్మాలో మరియు వినియోదారులకు కొనుగోలు ఎలా చేస్తారో అనేది ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పూర్తి అవగాహన కలుగుతుందని అన్నారు .అదేవిధంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల విద్యార్థులకు విజ్ఞానంతో పాటు లోకజ్ఞానం పెంపొందుతుందని పాఠశాల యాజమాన్యాన్ని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు .ఇట్టి కార్యక్రమంలో ఏవో జి రవి ఉపాధ్యాయులు కార్యక్రమం కోఆర్డినేటర్ తులసి, సాయిరాణి స్వాతి ,అలివేలు, మంగ, అనూష, దీపిక ,సంధ్య, మహాలక్ష్మి ,భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

నేరడ దొంగతనం కేసు చేధింపు

నిందితుడు నుంచి 5 లక్షల నగదు,2.5 గ్రా బంగారం,ద్విచక్ర వాహనం స్వాధీనం

చిట్యాల నవంబర్ 22(విజన్ ఆంధ్ర);

చిట్యాల మండలం నేరడ గ్రామంలో జరిగిన దొంగతనం కేసును చిట్యాల పోలీసులు చేధించారు.బాధితుడు సాగర్ల నర్సింహ ఇంట్లో 5 లక్షల నగదు, 2.5 గ్రాముల బంగారం చోరీ అయినట్లు ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో బాధితుడి మేనత్త కుమారుడు కడారి రాఘవేంద్ర నిందితుడిగా తేలడంతో అతడిని అరెస్టు



చేశారు.నిందితుడి వద్ద నుంచి నగదు, బంగారం, ఏపీ 24 ఏడీ 3065 నంబరు గల ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు.దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పటిష్ఠ గస్తీ నిర్వహిస్తూ పాత నేరస్తుల కదలికలపై నిఘా పెట్టామని, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని సీఐ తెలిపారు.ప్రజలు తమ ఇళ్లు, కాలనీలు, దుకాణాల వద్ద నిఘా కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.కేసును చేధించిన బృందాన్ని ఎస్పీ అభినందించారు.పాల్గొన్నవారునార్కెట్ పల్లి సీఐ సిరికొండ సురేష్,ఎస్సై వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కోట మధు,కానిస్టేబుళ్లు నాగరాజు, ఆనంద్, వెంకన్న, జాన్ రెడ్డి,గణేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఎస్పీ శరత్ చంద్ర పవార్

ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా డాక్టర్ కొండ మల్లేశం గౌడ్....

నియామక పత్రం అందజేసిన సంస్థ వ్యవస్థాపకుడు.

ఆవనగంటి సతీష్.... రామన్నపేట,

నవంబర్ 22(విజన్ ఆంధ్ర)

అవినీతి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్న, ఆర్టీఐ రక్షక్ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా డాక్టర్ కొండ మల్లేశం గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం సంస్థ వ్యవస్థాపకుడు ఆవనగంటి సతీష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కొండ మల్లేశం గౌడ్



మాట్లాడుతూ. ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించడం, అవినీతికి వ్యతిరేకంగా పోరాడటమే ఆర్టీఐ రక్షక్ సంస్థ ప్రధాన లక్ష్యమని, ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఐ కార్యకర్తలను సమన్వయం చేస్తూ, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని,ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రజలకు మరింత చేరువ చేసి, ప్రభుత్వ పాలనలో పారదర్శకత సాధించేందుకు కృషి చేస్తానని.ఆయన అన్నారు.డాక్టర్ కొండ మల్లేశం గౌడ్ నియామకంపై సంస్థ ప్రతినిధులు, సభ్యులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లే లక్ష్యంగా.... దొంగల బీభత్సం

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్22(విజన్ ఆంధ్ర);



పెద్దవూర మండల శివారు ప్రాంతంలోదొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. వ్యవసాయ పొలాల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్నారు. మండలంలోని నాయనవాణి కుంట, పెద్దవూర చింతల చెరువు సమీపంలో అర్ధరాత్రి వేళ మూడు ట్రాన్స్ఫార్మర్లలో చోరీ జరిగినట్లు రైతులు గుర్తించారు. ఆగంతకులు అర్ధరాత్రి సమయంలో ట్రాన్స్ఫార్మర్ల బోల్టులు విప్పి, లోపల ఉండే విలువైన రాగి (కాపర్) గడ్డలను అపహరించుకెళ్లారు. ఈ ఘటనలో రైతులు నడ్డి లింగయ్య, చెవుల సైదులు, చీమట వెంకటేశ్వర్లకు చెందిన ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసమై రాగి గడ్డలు చోరీకి గురయ్యాయి. ప్రస్తుతం పంటలకు సాగునీరు అత్యవసరమైన సమయంలో ట్రాన్స్ ఫార్మర్లు దొంగతనానికి గురికావడంతో బాధిత రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. చోరీకి పాల్పడిన దుండగులను పోలీసులు వెంటనే గుర్తించి పట్టుకోవాలని, విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి కొత్త ట్రాన్స్ఫార్మర్లు అమర్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రాత్రివేళల్లో గ్రామాలలో పోలీసు గస్తీ పెంచాలని కోరుతున్నారు.

దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

ప్రథమ బహుమతి రూ.1,00,116.. ద్వితీయ బహుమతి రూ.50,116

నాంపల్లి, నవంబర్, 22(విజన్ ఆంధ్ర):

దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ బుసిపాక వెంకటయ్య తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుంచి డిసెంబర్ 5వ తేదీ వరకు క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్



రెడ్డిని కలిసి ఆహ్వానించారు. నాంపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక ఉన్న మైదానంలో ఈ పోటీలు జరగనున్నాయి. జిల్లా స్థాయి క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వెంకటయ్య పేర్కొన్నారు.

టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు భారీ నగదు బహుమతులతో పాటు షీల్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ. 1,00,116, ద్వితీయ బహుమతిగా రూ. 50,116 నగదు బహుమతులు ప్రకటించారు. పోటీల్లో పాల్గొనే జట్లకు ఎంట్రీ ఫీజుగా రూ. 2,000 నిర్ణయించినట్లు వివరించారు. జిల్లాలోని క్రికెట్ జట్లు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో టోర్నమెంట్‌లో పాల్గొనాలని బుసిపాక వెంకటయ్య కోరారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.

రహీంఖాన్ గూడలో ఘనంగా దోతి ఫంక్షన్.. చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్

బీబీనగర్:22/నవంబర్ (విజన్ ఆంధ్ర)

మండల కేంద్రంలోని రహీంఖాన్ గూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటం గౌడ్ కుమారుల దోతి ఫంక్షన్ వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో , టిఆర్ఎస్ కొలను దేవేందర్ రెడ్డి, చింతల సుదర్శన్ రెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , బద్దం శేఖర్ రెడ్డి, జక్కి నాగేష్ , బానోతు రవి నాయక్ ,గ్రామ పెద్దలు నోముల రామిరెడ్డి, ఉప సర్పంచ్



మంచాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ రాపాక జంగయ్య, గ్రామ బీఆర్ఎస్ నాయకులు దండే బోయిన స్వామి యాదవ్ , తుమ్మేటి బాలకృష్ణ యాదవ్, రాజ మల్లేష్ యాదవ్, ఎలిమినేటి సుమన్ రెడ్డి, నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు తిక్క నరసింహ నరసింహ నాయక్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఎం మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు

?మునగాల నవంబర్22 (విజన్ ఆంధ్ర)

సిపిఎం పార్టీ నాయకులు బొంత శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు. నరసింహుల గూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నేత బొంత శ్రీనివాస్ రెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మునగాలలోని సుందరయ్య భవన్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.?ఈ సందర్భంగా సీపీఎం మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ.. శ్రీనివాస్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం,



హక్కుల సాధన కోసం ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు. ఆశయాల కోసం పనిచేస్తున్న తరుణంలోనే ఆయన హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో యువతీ యువకులను సంఘటితం చేసి యువజన సంఘం ఏర్పాటు చేయడం ద్వారా, అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఆయన కృషి చేశారని గుర్తు చేశారు.?ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు చంద్రయ్య, దేశిరెడ్డి, స్టాలిన్ రెడ్డి, బోళ్ల కృష్ణారెడ్డి, సరికొండ నాగరాజు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, వి. చిన్న సైదులు, ఎం. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గొలనుకొండ బక్కమ్మ మృతి పట్ల కుటుంబ సభ్యులను పరామర్శించిన

పి.ఎస్.ఎస్. చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్

బీబీనగర్: 22/నవంబర్ (విజన్ ఆంధ్ర)



మండల కేంద్రంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన గొలనుకొండ బక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆమె కుటుంబ సభ్యులను పి.ఎస్.ఎస్. చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్, రక్తని కృష్ణ, అంబటి చంద్రయ్య, రక్తని మల్లేష్, కాశిమ్, కోర్ని రమేష్, రాజు, భూపాల్, నవీన్, రాము, తేజ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగు శ్రీశైలంకుటుంబనికి ఆర్థిక సహాయం అందిచేసిన గంగుల వెంకట్ రెడ్డి...

రామన్నపేట, నవంబర్ 22(విజన్ ఆంధ్ర)



మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ ఏనుగు శ్రీశైలం, ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు, విషయాన్ని తెలుసుకున్న ఆటో డైవర్ గంగుల వెంకట్ రెడ్డి ఏనుగు శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మన్నెం రంజిత్ యాదవ్.....

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్22(విజన్ ఆంధ్ర);



నాగార్జునసాగర్ నియోజకవర్గం,అనుముల మండలం పుల్లారెడ్డిగూడెం గ్రామ వాస్తవ్యులు జానపాటి బిక్షం యాదవ్-కోటమ్మ ల కుమారుడు లికేంధర్ యాదవ్-ఇందుమతి ల వివాహానికి భారతీయ జనత పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో యాదవ సంఘం సీనియర్ నాయకులు జానపాటి బాలయ్య యాదవ్,పేరూరు దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ మనాది పురుషోత్తం,మన్నెం రంజిత్ యువసేన అధ్యక్షుడు కుంటిగొర్ల రాజశేఖర్,చెవుల యల్లయ్య,ముద్ద నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామన్నపేట మాజీ ఎమ్మెల్యేగుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతి వేడుకలు.

రామన్నపేట, నవంబర్ 22(విజన్ ఆంధ్ర)



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రామన్నపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతి వేడుకలుఅదివారం రామన్నపేటలో సిపిఐ పార్టీ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆనంతరం ఊట్కూరు నరసింహ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,గుర్రం యాదగిరి రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అన్నారు.కార్మికుల, రైతుల,సామాన్య ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఆదర్శనీయమని, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని,ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,ఆయన అన్నారు . గుర్రం యాదగిరి రెడ్డి ఆశసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఊట్కూరి నర్సింహ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి,ఏఐటీసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య,జిల్లా గీత పనివారాల సంఘం నాయకులు ఎర్ర రమేష్ గౌడ్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రచ్చ దయాకర్,సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య,ఊట్కూరు భగవంతు, జగన్నాథం పంతులు,వీరమల్ల ముత్తయ్య,గంగపురం యాదయ్య,పరుష సుదర్శన్,ఊట్కూరు శంకర్,ఊట్కూరు శ్రీనువాస్ ,జెల్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం చేస్తూ ఫుట్ బాల్ క్రీడలో రాణిస్తున్న ఆర్డీవో వేణుమాధవ్ రావు..

సూర్యాపేట నవంబర్ 22:(విజన్ ఆంధ్ర)



అఖిల భారత సివిల్ సర్వీస్ జాతీయ స్థాయి ఫుట్ బాల్ 2026 - 27 పోటీల్లో పాల్గొనే తెలంగాణ సివిల్ సర్వీసెస్ జట్టులోకి సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ రావు ఎంపికైయ్యారు. ఈ నెల 17 నుండి 25 వరకు గోవా రాష్ట్రంలో జరుగుతున్న ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన ఫుట్ బాల్ ఆటలో ప్రావీణ్యం ఉన్న సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవ రావు స్ట్రైకర్,మిడ్ ఫీల్డర్ ఆటగాడిగా తెలంగాణ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించారు.ఒక వైపు ఉద్యోగం చేస్తూనే ఆర్డీవో విధుల్లో బిజీ గా ఉన్నా క్రీడల పట్ల మక్కువతో ఫుట్ బాల్ ఆటలో రాణిస్తూ తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైయ్యారు. జాతీయ సివిల్ సర్వీసెస్ ఫుట్ బాల్ గేమ్స్ లో తెలంగాణ జట్టు తరపున పోటీల్లో పాల్గొన్న నేపథ్యంలో పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్డీవో వేణుమాధవ రావుని పలువురు అభినందనలు తెలియజేశారు ...

రియల్ ఎస్టేట్ రంగంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మైరాన్ మాల్ సంస్థ సీఈవో శ్యాంసుందర్ అన్నారు.

సూర్యాపేట నవంబర్ 22:(విజన్ ఆంధ్ర)



ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం తిరుమల గ్రాండ్ లో రియల్ ఎస్టేట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యులు సైతం పెట్టుబడులు పెట్టే అవకాశం తమ సంస్థ కల్పిస్తోందని తెలిపారు. వికారాబాద్‌లో ప్లాట్ల ప్రాజెక్టులు చేపడుతున్నామని, రంగారెడ్డి జిల్లాలోనూ విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్లాట్లు, విల్లాల కొనుగోలుతో పాటు నెలవారీ అద్దె ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఆసక్తి ఉన్నవారికి స్కూల్ ఆఫ్ రియల్ ఎస్టేట్ ద్వారా ఉచిత శిక్షణ, సర్టిఫికెట్లు అందిస్తామని పేర్కొన్నారు. మార్కెటింగ్ రంగంలో ఆసక్తి ఉన్నవారు సంస్థతో భాగస్వాములుగా చేరి మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆనంద్, ట్రైనర్ పవన్ కుమార్, అడ్మిన్ జ్ఞానేశ్వర్, డాక్టర్ వడ్డేపల్లి రవికుమార్, వడ్డేపల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అఖిఖా వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

బీబీనగర్: 22/నవంబర్ (విజన్ ఆంధ్ర)



మండల కేంద్రానికి చెందిన ఎండీ జానీ పాషా కుమార్తెల అఖిఖా వేడుకకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలొ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్ ,మాజీ ఉపసర్పంచ్ ఎండి దస్తగిరి, ఎండి కాజా మియా , ఎండి మస్తాన్, పొట్ట రాజయ్య, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

మద్ది లింగయ్యకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు

చిట్యాల నవంబర్ 22(విజన్ ఆంధ్ర);



చిట్యాల మండల కేంద్రంలో మద్ది లింగయ్య వర్ధంతి సభను సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ కష్టజీవుల హక్కుల కోసం కడవరకు పోరాడేది కమ్యూనిస్టులే అన్నారు.సిపిఎం మండల కమిటీ సభ్యులుగా, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా పని చేసిన లింగయ్య సేవలను గుర్తు చేశారు.కార్మికుల హక్కుల కోసం కడవరకు అండగా నిలిచిన వారిలో లింగయ్య అగ్రగణ్యులు అని చెప్పారు.అనంతరం వారు లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో శీలా రాజయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి, అక్కెనపల్లి నాగయ్య, ఏళ్ల మారయ్య, తిరుపతి, బండారు శంకరయ్య, సిలివేరు యాదయ్య, బద్దుల రమేష్, మమత తదితరులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్

భువనగిరి నవంబర్ 22(విజన్ ఆంధ్ర):



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ తొమ్మిదవ వార్డులో, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ మరియు స్థానిక కౌన్సిలర్ బొంతల నర్సింగరావు చేతుల మీదగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9వ వార్డులో ఇల్లు లేని నిరుపేదలకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల పథకమును అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరుపేదలందరూ సద్వినియం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సహకారంతో వార్డులో నిరుపేదలు లేని వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు వార్డు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.